




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం | 10 మే 2025


## రోడ్ల నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి



33 మందికి రూ.34.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పంచాయతీరాజ్ రోడ్ల కోసం రూ.24 కోట్లతో అంచనాలు

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

8 లో...

## అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశం



కార్యకర్తల సంక్షేమంపై చంద్రబాబు, లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

8 లో...

# పారిశ్రామికాభివృద్ధి కూటమి ధ్యేయం

వైకాపాతో అధోగతి టిడిపితో పురోగతి

11 నెలల్లోనే శరవేగంగా అభివృద్ధి

పార్కు ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.

దర్శిని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, టిడిపి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే రాష్ట్రం శరవేగంతో అభివృద్ధి చెందుతుందని, పారిశ్రామిక అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలం, చందలూరు గ్రామంలో శుక్రవారం ఎంఎస్ఎంఈ పార్కును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగా చందలూరు గ్రామంలో పరిశ్రమల అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పార్కు రావడం శుభపరిణామంగా చెప్పవచ్చున్నారు. ఈ ప్రాంతంలో ఓత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంగా ఈ పార్కు ఉపయోగపడగలదని పేర్కొన్నారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలకు అవసరమైన అన్ని వస్తువులతో ఈ పార్కులో





ప్లాట్‌ల కేటాయింపు చేపట్టడం జరుగుతుందన్నారు. దీని ద్వారా వందలాది మంది పారిశ్రామికవేత్తలు కావడంతో పాటు వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు కృషి ఎనలేనివని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గత ఐదేళ్లు వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, ఇప్పుడిప్పుడే పాలన గాడిలో పెడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లమాదిరి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. దొనకొండ మండలంలో సోలార్ పార్కు కూడా త్వరలో రాబోతుందని,





## వీరపుత్రుడు పవన్‌కళ్యాణ్ త్యాగం దేశానికి గర్వకారణం

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి - అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్ట ప్రాంతంలో మావోయిస్టుల దాడిలో ప్రాణాలర్పించిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ నూకతోటి పవన్‌కళ్యాణ్ (22) వీరమరణం పొంది దేశానికి గౌరవం తీసుకువచ్చారని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్ స్వగ్రామమైన పెదచెర్లోపల్లి మండలం కొత్తముద్దపాడులో ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవలో ప్రాణ త్యాగం చేసిన వీరపుత్రుడు పవన్ కళ్యాణ్ త్యాగం దేశానికి గర్వకారణం అన్నారు. ఇటువంటి ధైర్యవంతుల త్యాగం దేశానికి ప్రేరణ అని, పవన్‌కళ్యాణ్ వంటి వీరపుత్రుడిని కనడం తల్లిదండ్రులకు గౌరవం అన్నారు. అంత్యక్రియల్లో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పోలీసు అధికారులు, గ్రేహౌండ్స్ బృందం, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ప్రభుత్వ అధికారిక లాంఛ నాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా వారి కుటుంబానికి మద్దతుగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్‌కళ్యాణ్‌కు అంతిమవీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది.

## ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో హౌసింగ్ పథకముపై సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీన సామూహికంగా గృహ ప్రవేశ



కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున జిల్లాలో లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా ఆప్షన్-3, పీఎం జన్ మన్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పిఎం జన్ మన్ ఇళ్ళ నిర్మాణంలో పురోగతిని నేరుగా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అదనముగా ఆర్థిక సహాయం చేస్తున్నందున ఈ డబ్బులను కేవలం ఇళ్ల నిర్మాణాలకే లబ్ధిదారులు ఉపయోగించుకునేలా చూడాలని అధికారులకు ఈ సందర్భంగా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇది కేవలం హౌసింగ్ డిపార్ట్మెంట్ పని అంటూ ఎంపీడీవోలు తేలికగా తీసుకుంటే ఊరుకోనని ఆమె హెచ్చరించారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు కూడా ఈ విషయంపై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సీఈవో చిరంజీవి, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఈ.ఈ.లు, డిఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులకు అవార్డులు, జ్ఞాపికలను స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు శాలువాలు కప్పి ఆయన సత్కరించారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విశేషంగా ప్రతిభ కనబరిచారని కలెక్టర్ అభినందించారు. తొమ్మిది వసతి గృహాలు, పాఠశాలల్లోని 19 మంది విద్యార్థినీ, విద్యార్థులు 500 నుండి 589 మార్కుల వరకు సాధించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులను కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దారని, ఇదే తరహాలో ప్రతి ఏటా ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సహాయ బీసీ సంక్షేమ అధికారులు రాజేష్ దాసు, అరుణమ్మ, శారద రాణి, హెచ్ డబ్ల్యు ఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానాచార్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంభాభిషేక ఆహ్వానాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ మహిమాన్విత క్షేత్రంలో ఈనెల 19వ తేదీ నిర్వహించనున్న మహా దివ్యకుంభాభిషేకం కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆలయ సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు ఆహ్వానం అందించారు. తాడేపల్లి సచివాలయం వద్ద గల ఆయన్ను కలిసిన వేదపండితులు వంగల హరిశంకరావదాని, ఎస్ఎస్ఆర్ ఆచార్యులతో కూడిన బృందం ఆహ్వానపత్రికను అందించారు. శృంగేరీ పీఠాధిపతుల పర్యవేక్షణలో జరిగే ఈకార్యక్రమానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు తరలి వస్తున్నట్లు వివరించారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యకు ఆహ్వానపత్రాలు అందించారు.

## మెగధరమ్మ తల్లి ఉత్సవాలలో మాజీ ఎంపి మోపిదేవి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: గ్రామదేవత మెగధారమ్మ తల్లి సిడిమాను ఉత్సవాలు మండల కేంద్రమైన నిజాంపట్నంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలు రెండవ రోజు యువత తప్పెట్లు, మేళాలతో జల క్రీడలు నిర్వహించారు. పసుపు బండ్లు ఘటములు వందలాది ట్రక్టర్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మాజీ ఎం పి మోపిదేవి వెంకట రమణారావు శుక్రవారం మెగదారమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని జరుగుతున్న పనులను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఆలోచనలు సంఘటనలు జరగకుండా వాలంటరీలు పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ శిబిరాన్ని ఆయన సందర్శించారు. మరియు భక్తుల సౌకర్యార్థం కోసం వంటశాల నిర్మాణంలో ఉన్న షెడ్లను ఆయన పరిశీలి ంచారు. కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, మాజీ జడ్పిటిసి ప్రసాదం వాసుదేవా, పంచాయితీ ఉప సర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు శాఖ గ్రంథాలయం అభివృద్ధి నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగినది. గౌరవాధ్యక్షులుగా శివాపురం ఆంజనేయులు, అధ్యక్షులుగా బీరం రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి మధుసూదన్ రావు, కార్యదర్శిగా ఫరూక్, ట్రెజరర్ పిడతల వెంకటరామిరెడ్డి, గౌరవ సలహాదారులుగా గంజి వీరయ్య, గోటిక రవీంద్రా రెడ్డి, ముప్పూరి కాశీశ్వర్ రావు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్, బుసిరెడ్డి నారాయణరెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## వసతి గృహదినోత్సవ వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వసతి గృహ దినోత్సవం ను 9.5.2025 న కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ వి.కె.వి ప్రసాద్ , డైరెక్టర్, వి.హెచ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ , డైరెక్టర్, ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు, విశిష్ట అతిథిగా డాక్టర్ జి. కరుణాసాగర్ , డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ పి. ప్రసూన రాణి స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించి ప్రసంగిస్తూ బాపట్ల కళాశాల విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులు అని పేర్కొన్నారు. డాక్టర్ వి. కె .వి. ప్రసాద్ ప్రసంగిస్తూ విద్యార్థులు వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలలో వ్యాపార అవకాశాలను వినియోగించుకుని నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, హాస్టల్స్ వార్డెన్లు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

## 117జీవోను ఉపసంహరించాలి: ఏపిటియఫ్




బాపట్ల, మేజర్‌న్యూస్: పాఠశాలలను 9 రకాలుగా నెలకొల్పడం అప్రజాస్వామికమని 4 దశల విధానాన్ని అమలు చేయాలని,విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని జాతీయ విద్యా విధానం, విద్యాహక్కు చట్టం మేరకు అన్ని పాఠశాలల్లో మాతృ భాష మాధ్యమాన్ని కొనసాగించాలని ఏపిటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన ఉపాధ్యాయ ధర్నాకు జిల్లా అధ్యక్షులు అమృతపూడి శేఖర్ బాబు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని మాట్లాడుతూ 117 జీవో ను రద్దు చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ,12 వ పి ఆర్ సి ని వెంటనే నియమించి,మధ్యంతర భృతి ని ప్రకటించాలని, ఆర్థిక బకాయిలను చెల్లిం చాలని కోరారు. జిల్లా శాఖ ప్రధాన కార్య దర్శి పి డి సోషలిజం మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో ప్రభుత్వాలు నడుస్తున్నా యని, మానవ వనరులను సరైన రీతిలో ఉపయో గించుకోలేకపోతున్నాయన్నారు. అనంతరం బాపట్ల కలెక్టర్ కి మెమోరాండం సమర్పించారు బాపట్ల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు ఏ శేఖర్ బాబు,పిడి.సోషలిజం, శ్రీనివాస్ తదితరులు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగాంజనేయులు, వై చెన్నకే శవులు, సి.శ్రీనివాస్, తేలప్రోలు శ్రీని వాసరా వు, మాదుగుల కిషోర్, టి ఆదినారా యణ, విజయ బాబు, జిల్లా నలుమూలల నుండి పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## శ్రీ మడియాలేశ్వర ఆలయంలో సావిత్రమ్మ పూజలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పర్యటించిన రజక కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రి(అడ్వకేట్) గిద్దలూరు(రజకుల కుల దైవం) శ్రీ శ్రీ శ్రీ మడియాలేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు రజక సంఘం నాయకులు శ్రీశ్రీశ్రీ మడియాలేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఘనంగా సన్మానించారు. చైర్మన్ సావిత్రమ్మ మాట్లాడుతూ భారత దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి దేశ భద్రత కోసం, ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం పాకిస్తాన్‌తో తలపడుతున్న పోరాటం చేస్తున్న సైనికుల కోసం మడియాలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజకుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు పాలకవీటి బాలచెన్నయ్య గుడి అధ్యక్షులు చలిజాముల ఖాదరయ్యా అలసందలపల్లి రామాంజనేయులు, ఆవులమంద శ్రీనివాస్, తూర్పునాటి గోపాల్, తురిమెళ్ళ సురేష్, కొమరోలు శ్రీనివాసులు, తిమ్మనపల్లి గురయ్య, అలసందలపల్లి పాండు, బూతు రాజు వెంకటేశ్వర్లు, మద్దికట్ల దివాకర్, వేములపాటి శేఖర్, పొట్టిపల్లి అంకయ్య, హరికృష్ణ, నాగరాజు, టీచర్ సాంబ శివరావు, గబోయల పల్లి కార్తిక్, బోయలపల్లి నాగ కిరణ్, ఎడవల్లి దుర్గాప్రసాద్, శివ, అనుగోండు జస్వంత్, పాలకవీటి రంగయ్య, కొమరోలు సుబ్బారావు, టీచర్స్ శివ శంకర్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ముక్త్ భారత అభియాన్‌పై శిక్షణ




బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం పి.హెచ్.సి యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్లకు టీవీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజులు క్యాంపైన్ గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ మహమ్మద్ సాదిక్ ముఖ్యఅతిథిగా పాల్గొని టిబి ముక్త భారత అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అయిన క్షయ వ్యాధిని ముందుగా గుర్తించడం, టీబీ మరణాల రేటు తగ్గించడం, టిబి కొత్త కేసులు రాకుండా చూడటం వంటి విషయాల గురించి వివరించారు. జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డాక్టర్ ఎస్. రత్న మన్మోహన్, ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ ఎన్ టి ఇ పి సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణకిషోర్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో వేమిరెడ్డి నాగిరెడ్డి కుమారుడు చి.శివశేఖర్ రెడ్డి, లక్ష్మి త్రివేణిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో కృష్ణ కిషోర్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండలపంలో నరవ గ్రామానికి చెందిన ముడియం వెంకట రమణా రెడ్డి కుమారుడు చి.జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మి అపర్ణలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన పైప్‌లైన్ ఏర్పాటుపై హర్షం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నటరాజు బజార్‌లో నాలుగు రోజుల నుంచి పైప్ లైన్ ద్వారా మురుగునీరు సరఫరా అవుతుంది. స్థానిక వార్డు ప్రజలు వెంటనే కౌన్సిలర్ దృష్టికి తీసుకుని వెళ్ళగా కౌన్సిలర్ వెంటనే స్పందించి భూమిలో ఉన్న ఇనుప పైప్ లైన్ తుప్పు పట్టి మురుగునీరు సరఫరా అవుతుందని నగర పంచాయతీ అధికారుల సహాయంతో ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నూతన పైప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. తమ సమస్యపై స్పందించి వెంటనే పరిష్కరించినందుకు కౌన్సిలర్ లోక్కు రమేష్‌కి వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉడుముల ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

### 16 ఏళ్ల యువతి కడుపులో 2.8 కిలోల నీటిగడ్డ తొలగింపు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురం లోని ఉడుముల ఆసుపత్రిలో డాక్టర్ ఎస్.వి. గీతికా రెడ్డి నేతృత్వంలో శుక్రవారం 16 సంవత్సరాల యువతికి 2.8 కిలోల బరువుతో ఉన్న అండాశయ నీటి గడ్డను విజయవంతంగా తొలగించారు. ఆ యువతి ఇటీవల తీవ్రమైన పొట్ట నొప్పి, వాంతులు, పొట్ట ఉబ్బుదల వంటి సమస్యలతో ఆసుపత్రికి చేరింది. వైద్య పరీక్షలలో ఆమె గర్భాశయం వద్ద భారీ నీటి గడ్డ ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శస్త్రచికిత్సకు ఏర్పాట్లు చేసి, సంపూర్ణ ఓపెన్ శస్త్రచికిత్స విధానం ద్వారా ఆ గడ్డను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.వి. గీతికా రెడ్డి మాట్లాడుతూ:ఇంత పెద్ద గడ్డ చిన్న వయస్సులో రావడం అరుదన్నారు. దీన్ని తొలగించడంలో తమ బృందం శ్రమించి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా కోలుకుంటూ ఉందన్నారు. ఉడుముల ఆసుపత్రి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ముందు ఉంటుందని తెలిపారు.

## తూనికలు, కొలతలపై ప్రజలకు అవగాహన



ఎ౹ా ది లి, వేంజర్‌న్యూస్: తూనికలు, కొలతలపై శుక్రవారం స్థానిక విశ్వనాధపురంలోని రిలయన్స్ సూపర్ మార్కెట్ లో తూనికల, కొలతలశాఖ అధి కా౦ౕ౦ల౦ వినియోగదారులకు అవగాహన కలిగించారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో ఎమ్మార్పీ ధరలతో పాటు, తూకములు సరిగా ఉన్నాయో లేవో సరి చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ షేక్ మోహిస్సిన్, టెక్నికల్ అసిస్టెంట్ త్రిమూర్తి, కే. భాస్కర్ వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నాసి రామారావు, సలహాదారులు టి.వెలుగొండయ్య ,ఎమ్.సిహెచ్ సుబ్బారావు, రామకృష్ణ శర్మ, ఎక్జ్కీరీటీవీలు షారాబు సుబ్బారావు, ఎండి యునస్, వై. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.








## పారిశ్రామికాభివృద్ధి కూటమి ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి** మన కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా చేయడం వలసలు లేకుండా విద్యా, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏ.ఎం.సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఏపీఐఐసి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# దర్జాగా ప్రభుత్వ భూములు ఆక్రమణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొత్తపట్నంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి, ఇల్లు శాశ్వతంగా నిర్మించి వాటిని దర్జాగా అమ్మే స్తున్నారు. తహసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సర్వే నెంబర్ 1410లో చెరువు పోరంబోకు భూమి కలదు. ఈ భూమికి జిల్లా పరిషత్ హై స్కూల్ వెనుక భాగంలో ఉన్న ప్రహరీ గోడ అడ్డుగా ఉండటంతో ఆక్రమన దారులకు అడ్డాగా మారుతుంది. చుట్టూ చిల్లచెట్లు ఉండడం మధ్యలో నీరు ఉండడం తో చెట్లు నరికివేసి ఇల్లు నిర్మి స్తున్నారు. దీనికి తోడు సర్వేనెంబర్ 1368/ఏలో రైతుల భూములకు పంటలు పండడానికి అన్న ట్యాంక్ లోని నీరు ఉపయో గపడేది. కాలక్రమేనా అన్న ట్యాంకులో మట్టి మేరవకు తోలుకోవడం ఆ ట్యాంకులో ఇళ్ల స్థలాలు కు మండల రెవిన్యూ అధికారులు పట్టాలు ఇవ్వ డంతో అన్న ట్యాంక్ అంతా ఇళ్లతో నిండిపోయింది. రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారు. దీనిపై తహసిల్దారులను వివరణ గత



ఎమ్మార్వోలు పట్టాలు ఇచ్చారని మేము ఏమి చేయలేమని సమాధానం వినిపిస్తుంది. లక్షల రూపాయలు చేతులు మారి యదేచ్ఛగా పట్టపగలే ఇల్లు నిర్మించుకుంటున్నారు. డీకే భూములు కొనకూడదు అమ్మకూడదు అనే చట్టం ఉన్నప్పటికీ వాటిని యదేచ్ఛగా కొనుగోలు చేసి ఆక్రమించు కోవడం ఎంతవరకు సమంజసం అని అన్న ట్యాంక్ ఆయకట్టు దారులు ఆందోళన చెందుతున్నారు. ఈ అన్న ట్యాంకుకు దాదాపు 80 ఎకరాలు ఆయకట్టు ఉన్నదని తెలుస్తుంది. ఈ స్థలాలను అమ్ముకుంటు న్నట్లు తహసీల్దార్‌కు సమాచారం అందడంతో గురు వారం తమ సిబ్బందిని పంపి వారిని హెచ్చరించి నట్లు కూడా తెలిసింది. వారిపై ఉక్కుపాదం మోపారు. కొత్తపట్నంలో నివాసముంటున్న, వీరికి వైసీపీ ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికీ, నియమ నిబంధన నిబంధనలను ఉల్లంఘించి అమ్మకాలు జరిపారు, కొత్తపట్నం హై స్కూల్ సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించి వాటిని అమ్మకానికి సిద్ధమవుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మార్వో, వెంటనే ఆర్ఐనీ స్థానిక వీఆర్వోలను వీఆర్ఏలను ఫీల్డ్ మీదకి పంపించి వారిని కాళీ చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో ఆదేశాల మేరకు సిబ్బంది ఫీల్డ్ మీదకి వెళ్లి సైకం వెంకటేశ్వరమ్మ, గంగపట్నం లక్ష్మి, బొమ్మిడి తిరుపతమ్మ, అనువారిని ఖాళీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.





## నాగార్జునసాగర్ కాలువపై వైపాలెం వెళ్లేందుకు బ్రిడ్జి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ పై నుండి త్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం పోటుకు సింగిల్ బ్రిడ్జి కావడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది కాగా ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతు లుగాంచిన ఏకైక రాతి శిలా శ్రీచక్రంపై శివ భక్తులైన రాక్షసులు నిర్మించిన దేవాలయం అక్కడికి మహా శివరాత్రి రోజున మూడు రోజులు పాటు జరిగే చాకిరణకు లక్ష 50 వేల మంది వరకు భక్తులు శ్రీ పార్వతీ సమేత స్వామి వారిని దర్శించుకుం టారు వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆ తరువాత వైయస్సార్ పార్టీ ఈ పార్టీలన్నీ అధికారం చేపట్టినప్పటికీ ప్రజలకు మాటలు చెప్పేరే కానీ వంతెన నిర్మాణం చేపట్టలేదు ఈ విషయంపై శుక్రవారం త్రిపురాంతకం వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ ను ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో స్థానిక మండల టిడిపి నాయకులు మండల పార్టీకన్వీనర్ మేకల వల రాజు మాజీ మండల కన్వీనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య, మరికొందరు మండల పార్టీ నాయకులు వంతెన నిర్మాణం అవసరాన్ని గురించి మంత్రికి తెలియజేశారు ఈ విషయం ఆలకించిన మంత్రి బీసీ జనార్ధన్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు అందుకు స్పందించిన మంత్రి జనార్ధన్ సానుకూలంగా సమాధానం చెప్పినట్లు స్థానిక టిడిపి నాయకులు విలేకరులకు తెలిపారు.

## శాస్త్రీయ పద్ధతిలో సేకరించిన భౌతిక ఆధారాలు క్రియాశీలకం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల: శాస్త్రీయ పద్ధతులలో భౌతిక సాక్షాధారాలు సేకరణలో నైపుణ్యత పెంపొందించుకో వాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శు క్రవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై కేసు దర్యాప్తులో భౌతిక ఆధారాల ప్రాముఖ్యత గురించి వివరించారు. నేర స్థలం నుండి రక్త నమూనాలను, సెమన్, వెంట్రుకలు, ఉమ్ము, పాదముద్రలు, వేలిముద్రలు సేకరించడం, మత్తు పదార్థాలు, మానవ అవయవాలు, విష పదార్థాలు, సైబరు నేరాలకు సంబంధించిన కేసుల్లో ఆడియోలు, వీడియోలను, మెమరీ కార్డులు, హార్డ్ డిస్క్ లను ఏవిధంగా సేకరించి భద్రపరచాలి. ఫోరెన్సిక్ నిపుణుల పరిశీలనకు పంపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలను శిక్షణ కార్యక్రమంలో దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ నిపుణులు వివరించారు. అదే విధంగా






ఫోరెన్సిక్ పరీక్షల్లో నేరం నిరూపించేందుకు అవసరమైన స్పష్టమైన ప్రశ్నలతో లెటర్ ఆఫ్ అడ్వయిజ్ ఏవిధంగా తయారు చేసి పంపాలో ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఫోరెన్సిక్ నిపుణులతో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ నందుగల అన్ని విభాగాలకు సంబంధించిన నిష్ణాతులైన వారితో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీ లు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ విజయసారధి, మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు, జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, సంబంధిత కోర్టు పిపి, ఎపిపి లు, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారం బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ప్రధాన అజెండా: ఎమ్మెల్యే



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై అందజేసిన ప్రతి అర్జీ పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఒక అర్జీలు రూపమే కాకుండా నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్ల కోసమే అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని చెప్పారు. సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా అర్జీలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజా ధర్బార్ ద్వారా అనేక సమస్య పరిష్కరించిందని సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చురుకైన సోషల్ మీడియా కార్యకర్త వెంకటేష్: మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: తెదేపా సోషల్ మీడియాలో చురుకైన కార్యకర్త మాదాల వెంకటేష్ అకాల మరణం కలచి వేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గతనెల మూడోవారంలో తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చి సమీపంలో ఈతకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతిచెందిన విషయం తెలిసిందే. అందులో ఒకరైన వెంకటేష్ కుటుంబ సభ్యుల్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తరువాత వివరాల కోసం విద్యార్థి ఫోటో తొలుత తనకే వచ్చిందని, తీరా విచారించగా గోవాడకు చెందిన విద్యార్థిగా తెలిసిందన్నారు. ఆమేరకు తల్లిదండ్రుల్ని పరామర్శించి ఓదార్చారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ కాలువపై వైపాలెం వెళ్లేందుకు బ్రిడ్జి

### మంత్రి బిసి జనార్ధన్‌కు టిడిపి నేతలు విజ్ఞప్తి





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ పై నుండి త్రిపురాంతకం నుండి ఎర్రగొండపాలెం పోటుకు సింగిల్ బ్రిడ్జి కావడం వలన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది కాగా ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతు లుగాంచిన ఏకైక రాతి శిలా శ్రీచక్రంపై శివ భక్తులైన రాక్షసులు నిర్మించిన దేవాలయం అక్కడికి మహా శివరాత్రి రోజున మూడు రోజులు పాటు జరిగే చాకిరణకు లక్ష 50 వేల మంది వరకు భక్తులు శ్రీ పార్వతీ సమేత స్వామి వారిని దర్శించుకుం టారు వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆ తరువాత వైయస్సార్ పార్టీ ఈ పార్టీలన్నీ అధికారం చేపట్టినప్పటికీ ప్రజలకు మాటలు చెప్పేరే కానీ వంతెన నిర్మాణం చేపట్టలేదు ఈ విషయంపై శుక్రవారం త్రిపురాంతకం వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ ను ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో స్థానిక మండల టిడిపి నాయకులు మండల పార్టీకన్వీనర్ మేకల వల రాజు మాజీ మండల కన్వీనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య, మరికొందరు మండల పార్టీ నాయకులు వంతెన నిర్మాణం అవసరాన్ని గురించి మంత్రికి తెలియజేశారు ఈ విషయం ఆలకించిన మంత్రి బీసీ జనార్ధన్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు అందుకు స్పందించిన మంత్రి జనార్ధన్ సానుకూలంగా సమాధానం చెప్పినట్లు స్థానిక టిడిపి నాయకులు విలేకరులకు తెలిపారు.

## పార్టీ ప్రతిష్ఠ ఇనుమడించేలా గ్రామ కమిటీలు ఏర్పడాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పార్టీ ప్రతిష్ట ఇనుమడించేలా పార్టీ నాయకులు,క్రియాసీల సభ్యులు సమిష్టిగా,ఐకమత్యం తో కమిటీ నియామకాలు పూర్తి చేయాలనీ మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి కార్య కర్తల సమావేశం మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనంద్ శేషుబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిధి గా పాల్గొన్న యం ఎల్ ఏ ఆనందబాబు మాట్లాడుతూ మండల పరిధి లోని అన్ని గ్రామాలలో పార్టీ తెలిపిన మార్గ దర్శికాలకు అనుగుణంగా కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.కమిటీ లలో యస్ సి,ఎస్టీ,బి సి,మైనార్టీ,ఓ సి లకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలన్నారు.ఈ కమిటీలలో చోటు దక్కని వారు నిరుత్సాహ పడ నవసరం లేదని,తర్వాత ఏర్పడే కమిటీలలో ప్రాధాన్యత లభిస్తుందన్నారు.గ్రామాలలో గ్రూపుల ఏర్పాటును సహించనన్నారు.కొన్ని గ్రామాలకు చెందిన నాయకులు పలువురు,ఏర్పాటు చేసిన కమిటీల లిస్టులను అనందబాబుకు అందించారు.తొలుత సమావేశానికి విచ్చేసిన ఆనందబాబు కు,తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పార్టీ కండువా మెడలో వేసి సాధారంగ వేదికపైకి సాయిబాబా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కుక్కల వెంకటేశ్వరరావు, వేములపల్లి జగన్నాధం,వై కరుణ శ్రీ నివాసరావు,బట్టు మల్లిఖార్జనరావు,కనపర్తి సుందరరావు,డొక్కు శ్రీనివాసరావులు,మండలపరిదిలోని గ్రామాలకు చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు వివిధ వర్గాల ప్రజల నుండి 80 అర్జీలు దాఖలు అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ సమస్యలకు సంబంధించి విచ్చేసిన ప్రజల నుండి సమస్యలను తెలుసుకొని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల నుండి ప్రజలు ఈ ప్రజా దర్బార్‌కు విచ్చేశారు.

## హారిజోన్ పబ్లిక్ స్కూల్ ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ పరిధిలో గల సాయి నగర్ నందు ప్రముఖ విద్యావేత్త పొగడ దండ రవికుమార్ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ అమృత హస్తాలతో శుక్రవారం హారిజోన్ పబ్లిక్ స్కూల్ ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ, నేను పందిళ్ళ పల్లిలో పుట్టి పెరిగానని, వేటపాలెం పందిళ్ల పల్లి ప్రాంతాల విద్యార్థుల చదువుకు కొత్త వరవడితో విద్యను అందించే ఉద్దేశంతో ఈ విద్యా వ్యవస్థను స్థాపిస్తున్నామన్నారు. ఈ పాఠశాలను ప్రారంభిస్తున్నట్టు మండల ప్రజలు విద్యార్థులను హారి జోన్ పబ్లిక్ స్కూల్లో చేర్పించి ఈ సదవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని కోరారు. జేడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పొగడ దండ రవికుమార్, హరిణి ఇద్దరూ మంచి విద్యావేత్తలని వారి పర్యవేక్షణలో ప్రారంభించిన హారిజోన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మంచి విద్యాస ముపార్జన అందిస్తూ ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తుందని ఆశించారు. చివరగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ వేటపాలెం ప్రాంతంలో సంపన్నులు ఉన్నట్లే, పేద మధ్యతరగతి వారు కూడా ఉన్నారని కనుక స్కూల్ ఫీజు విషయంలో అందరినీ కలుపుకొని తగువిధంగా ఫీజులు ఉండేలా చూడాలని స్కూల్ యాజమాన్యాన్ని కోరుతూ, స్కూల్‌కు కావలసిన ఏ అవసరమైన మా దృష్టికి తెస్తే, స్పందించి తగు చర్యలు తీసుకుంటామని సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్ర మంలో జాండ్రపేట ఇస్కాన్ టెంపుల్ వ్యవస్థాపకులు కే.శివ శంకర్రావు సులోచన దంపతులు, పొగడ దండ హర్షి, వేమూరి మురళి, ఎం.హరినాధ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల శివాలయంలో ఎమ్మెల్యే మాలకొండయ్య పెళ్లిరోజును పురస్కరించుకొని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే మాలకొండయ్యతో పాటు సతీమణి బాలకొండమ్మ, కుమారులు అమర్నాథ్, మహేంద్రనాథ్‌లకు ఆశీర్వచనాలు అందజేశారు. పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పెళ్లి రోజుల వార్షికోత్సవాలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే దంపతులను అర్చకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సూర్యలంక గ్రామంలో మాక్ డ్రిల్





బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం బాపట్ల మండలం సూర్యలంక గ్రామంలో ప్రకృతి విపత్తులు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. దీనికి ఇన్సిడెంట్ కమాండర్, నోడల్ ఆఫీసర్ గా బాపట్ల ఆర్డీవో గ్లోరియా వ్యవహరించారు. ఈ మాక్ డ్రిల్ నిర్వహణ పై గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా, పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి, ఎంపీడీవో బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## మురళీ నాయక్ వీరమరణంపై సంతాపం



దర్శి, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించటం జరుగుతుంది. ఆయన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

# పి4 విధి విధానాలపై అవగాహన కల్పించాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా మార్గదర్శకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పి4 అమలు, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం అమలు తీరుపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశం మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. నిరుపేదలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి మార్గదర్శకుల ఎంపిక చేయాలని తెలిపారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో పేద కుటుంబాలు అభివృద్ధి చెందుటయే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. పి4లో మార్గదర్శకులను రిజిస్ట్రేషన్ చేయు విధానం గురించి ముఖ్య ప్రణాళిక అధికారి పిపిటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లో యువతకు నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శకులకు ఆ కుటుంబాలకు ఎలా సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను జిల్లా



అధికారులు, గెజిటెడ్ అధికారులు దత్తత తీసుకోవాలని అన్నారు. అధికారులు ఈ బంగారు కుటుంబాలకు ప్రభుత్వం కల్పించే సదుపాయాల గురించి వివరించి ఆ సదుపాయాలు వారు అందుకునే విధంగా సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు,మండల అధికారులు వారి పరిధిలోని మార్గదర్శకులను ఎన్నుకోవాలన్నారు. ఆ గ్రామాల్లో పుట్టి పెరిగి అభివృద్ధి చెందిన వ్యక్తులను తెలుసుకొని, ఫోన్ నెంబర్లు, వివరములతో నిరంతరం ఫోన్లో అందుబాటులో ఉంటూ పి4 విధానం గురించి వారికి అవగాహన కల్పించి వారిని మార్గదర్శినిగా చేర్చడానికి ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలన్నారు. వారు మార్గదర్శకులు అగుటకు సుముఖత తెలిపిన ఎడల వారిని పి4లో రిజిస్ట్రేషన్ చేయుటకు పంచాయతీ సెక్రటరీలు సహకరించాలని అన్నారు. మార్గదర్శకులు ఎంచుకున్న కుటుంబాలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి వివరములు వాట్సాప్ ద్వారా వారికి తెలియజేయాలన్నారు. బంగారు కుటుంబాల స్థితిగతుల గురించి మార్గదర్శకులకు తెలియజేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. 2027 నాటికి జిల్లాలో అన్ని కుటుంబాలకు సూర్య ఘర్ పథకం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, , ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ఆంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె, డి ఎల్ డి ఓలు విజయలక్ష్మి, పద్మావతి,పద్మ, మున్సిపల్ కమిషనర్లు, అన్నీ మండల ఎంపీడీవోలు, ఎలక్ట్రిసిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి ఆధార్ తప్పనిసరి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆరేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేసేలా చూడడంలో నిర్లక్ష్యం తగదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్లో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఆధార్ కార్డు ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సాధించి సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ దృష్ట్యా జనన ధ్రువీకరణ పత్రం ఉన్న చిన్నారులకు తక్షణమే ఆధార్ కార్డుల జారీ కోసం వివరాలను నమోదు చేయించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ వివరాల నమోదు కోసం చిన్నారులను ప్రత్యేక శిబిరాలకు తరలించి, పోస్ట్ ఆఫీసులు, కామన్ సర్వీస్ సెంటర్లలోని సిబ్బందిని అక్కడకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేని చిన్నారులు గుర్తించి వారు జన్మించిన ఆసుపత్రుల వివరాలు తెలుసుకొని ఏ విధంగా జనన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చో వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లినప్పుడు ఆయా విషయాలను సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా సచివాలయాల ద్వారా అందే సేవలు 'మనమిత్ర' యాప్‌లో కూడా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 'శక్తి' మొబైల్ యాప్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి ఇబ్బంది రానివ్వొద్దు

### రక్షిత మంచి నీటి ఫిల్టర్ బెడ్స్‌కు మరమ్మతులు చేయించాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలతో, మునిసిపల్ కమీషనర్లతో సమావేశమై వేసవిలో త్రాగునీటి సరఫరాపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందు కనుగుణంగా వేసవిలో సురక్షిత త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు




తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఎప్పటికప్పుడు ఓవర్ హెడ్ ట్యాంకులను, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఒంగోలు జల్ శక్తి కేంద్రంలో 9618055155 టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన కొరకు రూపొందించిన వాల్ స్టికర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, డిపిఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తదితర పాల్గొన్నారు.



## ఉపాధి పనుల్లో పురోగతి పెంచాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతితో పాటు లేబర్ మొబిలైజేషన్‌పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మండల ప్రత్యేక అధికారులను, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఫారం పాండ్స్ నిర్మాణాలను పుర్తిచేయాలన్నారు. మే మాసాన్ని ఫారం పాండ్స్ మాసంగా ప్రకటించడం జరిగిందని, ఈ మాసంలో 1680 ఫారం పాండ్స్ నిర్మాణాలు పూర్తీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. జిల్లాలో 1,376 పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 1080 నిర్మాణాలు పూర్తీ చేయడం జరిగిందని, మిగిలినవి రెండు రోజుల్లో పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఏపిడిలు, ఏపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు ఆహ్వానం

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం, రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు, అడ్రస్ మార్పు కోసం మీ గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, మీ సేవ కార్యాలయాల్లో, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి క్యాంపు కార్యాలయంలో తెలిపారు.

## వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవు: సిఐ అస్సాన్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారత దేశానికి వ్యతిరేకంగా, దేశ సమగ్రతను దెబ్బ తీసే విధంగా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ తెలిపారు. ఇటీవల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాకిస్తాన్‌కు అనుకూలంగా, భారత దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. తొందరపాటు చర్యల వలన యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నట్లు కనిపిస్తే తెలియజేయాలన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలి

### ప్రతి నెలా మూడో శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'ను విజయవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు ప్రజలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేలా పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలతో సమావేశమై జిల్లాలో జరుగుచున్న పంచాయతీ రాజ్ కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పారిశుధ్య



కార్యక్రమాలతో పాటు ప్రజలకు సురక్షితమైన త్రాగు నీరు అందించేలా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం ప్రతి నెలా ఒక్కో అంశంతో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర – స్వచ్చాంధ్ర కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నిర్మించిన చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలు పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి 250 కుటుంబాలకు క్లాప్ మిత్ర లను నియమించడం జరిగిందని, గ్రామాలలో చెత్త సేకరణ విధులు ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్ ప్రక్రియ 15 రోజుకొకసారి ఖచ్చితంగా జరిగేలా చూడటంతో పాటు బ్లీచింగ్ తగిన మోతాదులో కలిపేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు తదితరులు

సూర్య
www.suryaa.com



# మద్యం షాపు వద్దంటూ ఐద్వా ఆందోళన



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో మద్యం షాపు ఏర్పాటును ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం మధ్యాహ్నం అడ్డుకున్నారు. ప్లే కార్డులు ప్రదర్శిస్తూ మద్యం షాపు వద్దు మంచినీళ్లు కావాలంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. మద్యం లోడును షాపులో దించకుండా అడ్డుకొని ఆందోళన చేపట్టారు. షాపు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగి మద్యం షాపు ఏర్పాటు చేయడానికి లేదని ఏర్పాటు చేస్తే మద్యం సీసాలను పగలగొడతామని హెచ్చరించారు. హాస్పటల్, సచివాలయం, పాఠశాలలు, వసతి గృహాలు, ఆలయాలు, పేదలు నివసించే ఈ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు .సమస్యను తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ ఆర్.విజయభాస్కర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పేదలు ఉండే చోట మద్యం షాపు ఏర్పాటు చేస్తే తమ కుటుంబాలు చిన్నాభిన్నమైపోతాయని, గొడవలు పెరుగుతాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అలాంటప్పుడు మద్యం షాపును ఎలా ఏర్పాటు చేయాలనుకున్నారని ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ ను ప్రశ్నించారు. ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేయవద్దని కోరారు. గతంలో కూడా ఒకసారి ప్రయత్నం చేశారని అప్పుడు అడ్డుకోవడం జరిగిందని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మీ ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారని సిఐకి తెలిపారు. ఇక్కడ షాపు ఏర్పాటు చేయడం వలన మీకు కలిగే ఇబ్బందులను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని న్యాయం చేస్తానని ఎక్సైజ్ సీఐ ఆర్.విజయభాస్కర్ హామీ ఇచ్చారు .సీఐ ఆదేశాల మేరకు మద్యం షాపు ఏర్పాటుకు తీసుకువచ్చిన మద్యం లోడు వాహనంను నిర్వాహకులు వెనక్కి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు, ఐద్వా నాయకులు వేము వెంకటమ్మ, వెంకట సత్యవతి, పి.గంగాభవాని, ఎన్.ఆది లక్ష్మమ్మ, ఎన్.నాగేశ్వరి, బి .రమణయ్య, వి.ఆంజ నేయులు, నూనె గురవయ్య, రామచంద్రయ్య, ఎం.మాలకొండయ్య,ఎస్.శ్రీను, లక్ష్మమ్మ, తిరుపతమ్మ, యు.పిచ్చయ్య, మహాలక్ష్మమ్మ, పి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్ బాబుకి ఎస్సీ నాయకులు కృతజ్ఞతలు





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో స్థానిక సంస్థగత గ్రామ కమిటీ ఎన్నికల పూర్తి చేయలని ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన మంగళవారం పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ ఆధ్వర్యంలో పుల్లలచెరువు గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ గ్రామ కమిటీలలో పార్టీలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పార్టీలో తగిన పదవులు ఇచ్చినందుకు ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబుకు గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరదల పోతయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడిపాటి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 7 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు నెల రోజుల పాటు గడువు ఉంటుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పౌరసరఫరాల శాఖ వారు తలిపిన రేషన్ కార్డు సేవలను బుధవారం రోజునుండి పునరుద్ధరించరని ఆయన తెలిపారు. పుల్లలచెరువు మండలంలోని ప్రజలు రేషన్ కార్డులకి సంబంధించి సేవలు అందుబాటులో వచ్చినవి కావున ప్రజలకు సమీప ఉన్న సచివాలయం నందు దరఖాస్తు చేసుకొని ఈ సేవలను పొందాలని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

## రైతులకు మరిన్ని సేవలు అందించండి

**- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు**



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మార్కాపురం మార్కెట్ యార్డ్ ద్వారాఅందిస్తున్న అందిస్తున్న సేవలను మార్కెట్ యార్డ్ కార్యదర్శిని అడిగి తెలుసుకుని మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా పనిచేయాలని కార్యదర్శిని కోరారు. రైతులు పండించిన పంటలు మార్కెట్ యార్డు గోడౌన్‌లో నిల్వ ఉంచిన వారికి వడ్డీ లేకుండా 2 లక్షల వరకు రుణం పొందవచ్చని కార్యదర్శి తెలిపారు. అదేవిధంగా గతంలో పనులు ప్రారంభించి నిలిచిపోయిన కోల్డ్ స్టోరేజీ పనులను స్థానిక ఎన్డీఏ శాసనసభ్యులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిధులు కేటాయించుకొని పూర్తిచేసే విధంగా ముందుకు వెళ్తున్నామని కార్యదర్శి తెలిపారు. రైతులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినిగా చేసుకోవాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు.

## కిశోరి వికాసంపై అవగాహన



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వీరేపల్లి కరేడు పంచాయతీలోని ఆకుతోట సంఘం అంగన్వాడీ కేం ద్రాల్లో కిశోరి వికాసంపై సూపర్వైజర్లు విజయలక్ష్మి, నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బా ల్య వివాహాలు చేసుకోవడం వల్ల నష్టాలు, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక సమస్యలు, బాల్య వివాహాలకు సంబంధించిన చట్టాలు, కౌమర బాలికలు, పోషకాహార లోపం, రక్తహీనత, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## 11న నరసింహస్వామి జయంతి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వెలిగండ్ల గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ స్తంభోద్భవ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈనెల 11 వ తేదీన ఆదివారం జరుగుచున్నటు వంటి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి అంగరంగ వైభవంగా జరుగుచున్నది. ఈ సందర్భంగా ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ, స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుచున్నది. భక్త మహాశయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

## ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదం అంతం: సైనికోద్యోగి శేషిరెడ్డి




అద్దంకి, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రమూకల్ని అంతం చేయడమే లక్ష్యంగా భారత సైన్యం పని చేస్తుందని విశ్రాంత సైనికోద్యోగి చాగంటి శేషిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఔత్సాహికులంతా కలిసి సంఘీభావం, ప్రదర్శన నిర్వహించారు. గతనెల 22వ తేదీ పహల్గాం వద్ద జరిగిన ఉగ్రమూకల దాడికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూరకు సంఘీభావ తెలిపారు. అద్దంకి అభివృద్ధి సంఘం అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి గాడేపల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ భారతీయులంతా భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉంటారన్నారు. శతృవుల్ని ఎదుర్కొనడం తో భారతీయులంతా ఏకతాటిపైకి రావటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా విధానాన్ని అవలంబించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. 1999 కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రజలంతా ఏకతాటిపైకి నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. నాగినేని రామకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, డీవీఎం సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. యుద్ధంలో వీరమరణం పొందిన ఇండియన్ ఆర్మీ జవాన్‌ఎం.మురళీనాయక్ వీరమరణానికి రెండు నిముషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పెంట్యాల రామాంజనేయులు, చుండూరి మురళీసుధాకర్, మలాది శ్రీనివాసారవు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, చప్పిడి వీరయ్య, మాబు, పూనూరి ఆరోగ్యం, శానం నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కాసిం సాహెబ్, మహబూబ్, పరిటాల పవన్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాల్లో సంసిద్ధత ఉత్సవాలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: విద్య ప్రారంభానికి ముందుగా చిన్నారుల్లో ఆసక్తి, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన పాఠశాల సంసిద్ధత ఉత్సవం పుల్లలచెరువు గ్రామంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ కె వెంకటేశ్వరరావు, జిల్లా ఐటీసీ ప్రథమ్ కో-ఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు, సూపర్ వైజర్ శివలక్ష్మి, విఆర్ఓ వసుంధర దేవి కలిసి ప్రారంభించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగానే తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా సమాచారం ఇచ్చి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పూర్తిచేసిన చిన్నారులు తమ తల్లిదండ్రుల సమక్షంలో రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారుల కోసం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. వారిని సత్కరించి, గుర్తింపు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారుల నడక, గాన ప్రదర్శనలు, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తమ పిల్లల అభివృద్ధిని ప్రత్యక్షంగా చూసిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సుజాత, బేబీరాణి హెప్సిబా, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశంలో అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ స్థానిక జార్జి ఫార్మసీ రోడ్డులో శ్రీనివాసరావు, హేమలత నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోటుపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మోటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పంచాయతీలో మూగజీవాల కోసం నిర్మించిన నీటి తొట్లను పరిశీలించారు. ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటితొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఏపీవో శ్రీనివాస్ నాయక్, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టంగుటూరులో రామస్వామి తిరునాళ్ళ

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు మండల కేంద్రమైన టంగుటూరులో శ్రీరామ స్వామి తిరునాళ్ల ఘనంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముదిరాజుల ఆరాధ్య దైవం శ్రీ రామ స్వామి తిరునాళ్లు ముదిరాజులు ఆనవాయితీగా ఏటేటా శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ రామస్వామి తిరునాళ్ళు ఘనంగా జరుపుతారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీరామ చంద్ర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతిని వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రి 7 గంటలకు శ్రీరామ చంద్ర స్వామిని విద్యుత్ ద్వీకరణతో అలంకరించిన గుమ్మటంపై గ్రామోత్స వం నిర్వహించినట్లు తెలిపారు. శ్రీరామ స్వామి తిరునాళ్ల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్ర మాలతో పాటు రాత్రికి సినీ పాటకచేరి జరుగు నున్నట్లు తెలిపారు. ఈ తిరునాళ్లలో మండల ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొని రామస్వామిని దర్శిం చుకుని కృపకు పాత్రులు కావాలని ముదిరాజ్ కమి టీ సంఘం సభ్యులు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నాపై వచ్చినా ఆరోపణపై ఎలాంటి విచారణకైనా సిద్ధం

**మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు**

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో అవినీతి ఆరోపణల పేరుతో తనపై అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు చేసిన ఆరోపణలను ఎదుర్కొనేందుకు ఎలాంటి విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నానని చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. చీరాల మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మొదటినుంచి తాను టిడిపికి విధేయుడనని.. మూడు దఫాలుగా చీరాలలో జరిగిన ఎన్నికలలో తాను కీలకంగా పని చేశానని చెప్పారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని చీరాలలో



టిడిపిని డ్యామేజ్ చేసిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను ఓడించడమే అజెండాగా పెట్టుకొని 2019 ఎన్నికల్లో, 2024 ఎన్నికల్లో పని చేశాను అని అన్నారు. అయితే చేనేత సామాజిక వర్గాన్ని దెబ్బతీయాలని ఆలోచనతో ఉన్న చైర్మన్ పీఠం లేకుండా చేయాలనే దురుద్దేశంతో ఆమంచి ప్యానల్ కు చెందిన కౌన్సిలర్లు టీడీపీలో చేరి తనపై అవిశ్వాసం అనే అంశం తెరమీదకు తెచ్చారని చెప్పారు. నిర్ణయంతో అవిశ్వాసం పెట్టి తమ కౌన్సిలర్లలో ఎవరినైనా చైర్మన్ చేస్తే తాను కచ్చితంగా సహకరిస్తానని అన్నారు. ఏ చిన్న మచ్చ కూడ లేకుండా ఈ నాలుగేళ్ల కాలంలో సుమారు 100 కోట్ల రూపాయల నిధులతో పురపాలక సంఘాన్ని అభివృద్ధి పదంలో నడిపితే తనపై ఆరోపణలు చేయడం మంచి విధానం కాదన్నారు. కౌన్సిలర్లు తనపై ఉద్దేశ పూర్వకంగా ఆరోపణలకు సిబిసిఐడి లేదా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ లేదా ఏసీబీ విచార సిద్ధామని సవాలు విసిరారు. సమావేశంలో మేడా వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు విరాళం అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం నందు స్థాపించిన యాదవ సంఘం వారికి గిద్దలూరు, పరిసర ప్రాంత యాదవ కుటుంబీకులు అందరూ తమ వంతుగా విరాళాలను సేకరించి బ్రహ్మోత్సవాలలో ఒక రోజైన ఈరోజు 09-05-2025న బ్రహ్మంగారి మఠంకు వెళ్లి సేకరించిన విరాళాలు రూ. 26వేలును రాష్ట్ర యాదవ సంఘం నాయకులు ఒబిలిపోయిన వెంకటయ్య యాదవ్, గిద్దలూరు యాదవ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈపి గంగయ్య యాదవ్, రిటైర్డ్ ప్రిన్సిపల్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్, హెడ్మాస్టర్ చెల్లా రమేష్ యాదవ్, టీచర్ ఎం.గురవయ్య యాదవ్, యాదవ సంఘం అన్నదాన సత్రం పెద్దలకు అందచేశారు.

## దేవస్థానానికి కదిరి రూ.4లక్షలు విరాళం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక పంచాయతీ గణేశునిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇష్టకామాక్షి సమేత విశ్వేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణానికి కనిగిరి మాజీశాసనసభ్యులు,వైసిపి విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరిబాబురావు 4లక్షలు రూపాయల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం శీలంవారిపల్లెలోని క్యాంపు కార్యాలయంలో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి నాలుగు లక్షల రూపాయలను దేవస్థానం నిర్మాణ కమిటీ ప్రతినిధులు కుక్కా తిరపతయ్య, సాధు వెంకటేశ్వర్లు, రామస్వామిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి, కుక్కా తిరపతయ్య, సాధువెంకటేశ్వర్లు, రామస్వామి, మునగల వెంకటనారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, పి.వెంకటనారాయణ, పులి మాల్యాద్రి బ్రదర్స్, పి.తిరపతయ్య, నున్న నారాయణ, షేక్ నాయబ్ రసూల్, జి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు వద్దు

వేటపాలెం, మేజర్‌న్యూస్: 18 సంవత్సరాల లోపు వివాహం చేసుకుంటే బాలికలు ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి తెలిపారు. వేటపాలెం సెక్టార్‌లోని రావూరిపేట1 అంగనవాడి కేంద్రంలో కిషోరివికాసం వేసవి శిక్షణ శిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండని బాలికలు వివాహం చేసుకుంటే పుట్టే బిడ్డలకు, తల్లులకు ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వివరించారు. రుతుక్రమం క్రమం తప్పకుండా రావాలంటే బాలికలు పౌష్టికాహారాన్ని వ్యాయామని తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ కల్పన, అంగనవాడి కార్యకర్తలు ఎస్ సరళ, భ్రమరాంబ, రమాదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎపిటీఎఫ్ ధర్నాకు తరలిన ఉపాధ్యాయులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపిటీఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఒంగోలులో జరిగిన ఏపిటీఎఫ్ ధర్నాకు మండలం నుండి ఏపిటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు భారీగా తరలినట్లు ఏపిటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి ఐదు తరగతులు ఉండేలా ఆదర్శ పాఠశాలలు ఉండాలని ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లును కొనసాగించాలని సి.ఎస్.పురం మండలంలో అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని 1నుండి 5 తరగతులు హైస్కూలుకు అనుసంధానం ఆలోచనను విరమించుకోవాలని తదితర డిమాండ్లపై ధర్నా చేసినట్లు ఏపిటీఎఫ్ నాయకులు తెలిపారు. అదేవిధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు యస్‌జిటి పోస్టులు మంజూరు చేయాలని పెండింగులో ఉన్న మూడు డిఏలు విడుదల చేయాలని 12వ పి ఆర్ సి ప్రకటన విడుదల చేసి 11వ పిఆర్‌సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని సిపియస్ రద్దు చేయాలని ధర్నా చేసినట్లు ఏపిటీఎఫ్ నాయకులు అన్నారు. ధర్నాకు తరలివెళ్లిన వారిలో జి.మల్లికార్జున రాజు, బి.శివప్రసాదాచారి, ఐ.సుప్రజ, ఐ.శిరీష, డి.సుబ్బారాయుడు, పి.ఏడుకొండలు, జి.రవీంద్ర, జి.హరిబాబు, కె.చెన్నయ్య, బి.చిన్ననారాయణ, యన్.గంగాధర్, జి.లక్ష్మణ్ కుమార్, బి.శ్రీనివాసులు, యస్.యం.షరీఫ్, టి.రమేష్, ఖాజారంతుల్లా, పెంచల నరసయ్య, ఓలేశ్వరరావు, యన్.వెంకటరావు, షేక్ మాలిక్, బాలకోటయ్య తదితరులు ఉన్నారు.

## పెండ్లికుమారుడిని ఆశీర్వదించిన కదిరి పార్థసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గుంతచెన్నంపల్లె పంచాయతీ పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన పందిళ్ళ వెంకటస్వామి కుమారుడు పందిళ్ళరమేష్ వివాహం సందర్భంగా గురువారం రాత్రి కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారధి, పలువురు నాయకులు పాల్గొని పెండ్లికుమారుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిప్పరు ఢీకొని ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: సంతనూతల పాడులోని మైనంపాడు డొంక చెరువు కట్ట సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో స్కూటీపై వస్తున్న చీమకుర్తి ఎక్సైజ్ కానిస్టేబుల్ పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి (51) మృతి చెందాడు. ఈ ఘటనా స్థలం చూపరులకు ఒళ్లు గగుర్పాటు కలిగించేలా ఉంది. రెండుగా చెల్లాచెదురైన కానిస్టేబుల్ రామిరెడ్డి మృతదేహాన్ని అంబులెన్సులో ఎక్కించడానికి ఎవరు సాహసం చేయకపోవడంతో సంతనూతల పాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, హెూమ్ గార్డ్ నాయక్ ఉదారసినత చాటుకున్నారు. అంబులెన్సు సిబ్బంది సాయంతో అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌నకు తరలించే ప్రయత్నం చేయగా మార్గ మధ్యంలోనే కానిస్టేబుల్ రామిరెడ్డి మరణించాడు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకువీడు గ్రామం పోతి రెడ్డి వెంకట రామిరెడ్డి స్వగ్రామం. ఎక్సైజ్ కానిస్టేబుల్ రామిరెడ్డి తన స్కూటీపై ఒంగోలు వెళ్తూ ఈ ప్రాంతానికి చేరుకునే సరికి వెనుకగా చీమకుర్తి నుండి ఒంగోలుకు మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్ బలంగా ఇతన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎక్సయిజ్ కానిస్టేబుల్ దుర్మరణం పాలయ్యారు. వేగంగా వచ్చిన లారీ వెనక నుంచి ఢీ కొట్టడంతో శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ రామిరెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. చీమకుర్తి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.సుకన్య, ఎక్సైజ్ సిబ్బంది ప్రమాద సంఘటనను పరిశీలించారు. సంతనూత లపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు దీనిపై కేసు నమోదు చేశారు.

## వివాహ వేడుకల్లో లలిత్ సాగర్



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని భూమనపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త విప్పర్ల నారాయణ ఆదినారాయణమ్మల కుమారుడు శ్రీను, సుధారాణిల వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో దర్శి నియోజకవర్గ టీడీపీయువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా లలిత్ సాగర్‌ని వరుని తల్లిదండ్రులు పూలమాలలు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి, విప్పర్ల శేషు, శింగమనేని హనుమంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు ధర్నాకు భారీగా తరలివెళ్లిన ఏపిటిఎఫ్ నాయకులు

కనిగిరి, మేజర్‌న్యూస్: అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1 నుండి 5 తరగతులు ఉండే విధంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లును కొనసాగించాలని, 1 నుండి 5 తరగతులు హైస్కూల్‌కు అనుసంధానం చేసే విధానం విరమించుకోవాలనే తదితర డిమాండ్‌ల సాధన కోసం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో కనిగిరి జోన్ ఏపిటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని విజయవంతం చేసినట్లు ఏపీటీఎఫ్



కనిగిరి మండల శాఖ అధ్యక్షులు ఏ.హజరత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ తెలిపారు. యూపీ స్కూల్స్ కొనసాగించాలని, ఉన్నత పాఠశాలలో 45 మంది దాటినచోట రెండవ సెక్షన్, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు 2 ఎస్‌జిటి పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏ లు విడుదల చేయాలని, 12 వ పిఆర్సీ ప్రకటన విడుదల చేయాలని, 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, 11వ పీఆర్సీ ఆర్థిక బకాయిలు విడుదల చేయాలనీ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, తెలుగు మీడియం కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో కనిగిరి జోన్ నాయకులు యన్ రమేష్ బాబు, కె.రామ్మోహన్, ఒంగోలు వెంకటేశ్వర్లు, రాములు, యం.బి.నారాయణ, నజీర్ బాషా, ఇశ్రాయేలు, పాకల శ్రీనివాసులు, జి.ప్రభాకర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు..

## పబ్లిక్ గ్రీవెన్స్ సెల్‌కు విశేష స్పందన




చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం, చుండూరు మండలం లోని సొసైటీ బిల్డింగ్ నందు శుక్రవారంపబ్లిక్ గ్రీవెన్సెల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు.చుండూరు మండల పరిధిలోని అనేకమంది ఈ గ్రీవెన్స్ లో పాల్గొని వారి సమస్యలను శాసనసభ్యులకు తెలియజేశారు.వెంటనే ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆ సమస్యలను పరిష్కరించాలని యం యల్ ఏ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చుండూరు మండల తెలుగుదేశం పార్టీ, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశం

## కార్యకర్తల సంక్షేమంపై చంద్రబాబు, లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ
## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టిడిపి అని, కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తల శిక్షణ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారం చేపట్టి ఒక ప్రభంజనం సృష్టించారు. పేదలకు మొదటిసారి పక్కా ఇళ్ళు, జనతా వస్త్రాలు ఇచ్చిన ఘనత ఉందన్నారు. నాడు సంక్షోభంలో దుష్టశక్తి నుంచి పార్టీని చంద్రబాబు నాయుడే కాపాడారని, యువగళం పాదయాత్రతో వైసీపీ అరాచకాలు ఎండగడుతూ కార్యకర్తల్లో లోకేశ్ కొత్త ఉత్సాహం నింపారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరు టీడీపీ అని కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం వచ్చింది కాబట్టే రాష్ట్రంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతోందని ప్రజలు అంటున్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు ఇస్తున్న అన్ని హామీలు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కార్యకర్తలే వల్లే నేతలకు పదవులు, కార్యకర్తల సంక్షేమంపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కార్యకర్తలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పార్టీ అధిష్ఠానం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. రాజకీయ నాయకులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ అన్నీ ఓటర్ లిస్టే అని, కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్ లు ప్రతి ఆరు నెలలకొకసారి ఓటర్ లిస్ట్ పరిశీలించాలని సూచించారు. గత 5 ఏళ్ల రాష్ట్రాన్ని దోచుకునేందుకు వైసీపీ చేయని కుట్రలు లేవని, జగన్ చేసిన మోసాలు, పాపాలకు ఇప్పటికే ప్రజాకోర్టులో శిక్ష పడిందని స్వామి అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, చింతలపూడి నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి

## 33 మందికి రూ.34.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
## పంచాయతీరాజ్ రోడ్ల కోసం రూ.24 కోట్లతో అంచనాలు
## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గంలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 34.77 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం చిలకలూరిపేటలోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. అనంతరం అద్దంకి పరిధిలో జరిగే బీటీ రోడ్ల నిర్మాణ పనులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో జరిగే రోడ్ల నిర్మాణం, నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పక ఉండాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు రోడ్ల నాణ్యత పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. అదే విధంగా పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి సుమారు రూ.24 కోట్లతో అంచనాలు రూపొందించి నిధుల కోసం సంబంధిత శాఖకు పంపామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియజేశారు.

# జిజిహెచ్‌లో అరుదైన చికిత్స విజయవంతం

## మీడియాతో సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలరావు వెల్లడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జీజీహెచ్‌లో న్యూరాలజీ విభాగంలో అరుదైన చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డా. ఏడుకొండలరావు తెలియజేశారు. శుక్రవారం రిమ్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను తెలియజేశారు. రాపర్ల గ్రామానికి చెందిన బజాక్ బెల్లరి పని చేసుకుంటూ జీవం సాగిస్తున్నాడు. కొన్నాళ్లుగా కాళ్ళు చేతులు నడవలేని స్థితిలో వుండటం, బరువులు ఎత్తడం కష్టం కావడం, వేళ్ళు పట్టు కోల్పోవడం లాంటి సమస్యలతో బాధ పడుతూ బజాక్ తిరగని ఆసుపత్రి లేదు లక్ష రూపాయలు పైగా ఖర్చు అయినా వైద్యం అని చెప్పలేకపోయారు. దీంతో జిజిహెచ్ రిమ్స్‌లో చూపించుకోవలన్న కుటుంబ సభ్యుల సూచనతో



జిజిహెచ్ నురాలజీ విభాగాన్ని సంప్రదించారు. పలు పరీక్షల అనంతరం వెన్నుపూసలో ట్యూమర్ కారణంగా



ఇలాంటి సమస్య ఉత్పన్నం అయింది అని గుర్తించారు. ట న్యా వ ం ో న ం గుర్తించారు. కొద్ది రోజులు ఆగితే ఊపిరిపీల్చు కునే నరాలు దెబ్బ తిని చనిపోయే ప్రమాదం వుందని గుర్తించారు. దీంతో అయనకి వెంటనే సర్జరీ చేయకపోతే చనిపోయే ప్రమాదం వుందని గుర్తించి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. వారి సమ్మతితో న్యూరాలజి విభాగం ఆధ్వర్యంలో డా. గోపి కృష్ణ, డా. వలి, డా. వలి బాబు బృందం కొన్ని గంటల పాటు శ్రమించి సర్జరీ విజయవంతం చేశారు. లమెక్టమి, పద్దతిలో సర్జరీ జరిగిన చేశారు. బజాక్ సంపూర్ణ ఆరోగ్యంతో పూర్తి స్థాయి పట్టు కలిగి సాధారణం జీవితం సాగించే స్థితికి రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బజాక్ మాట్లాడుతూ ఎన్నో ఆసుపత్రులు తిరిగినా పరిష్కారం కానీ వ్యాధి ఒక్క పైసా కర్చు లేకుండా నయం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. డా బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మీడియా సమావేశంలో డెప్యూటీ సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్, డెప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా. చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 'బంగారు బాల్యం' లక్ష్య సాధనకు కృషి చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దుర్బలమైన (వల్నరబుల్) చిన్నారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇలాంటి పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా జిల్లాలో 'బంగారు బాల్యం 'కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఇందుకోసం దుర్బలమైన పిల్లల వివరాలను సేకరించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొబైల్ , వెబ్ యాప్ ను రూపొందించినట్లు ఆమె చెప్పారు. ఈ యాప్‌లో పొందుపరిచిన వివరాలను, దీని పనితీరును బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాచర్ల మండలంలో ఇప్పటికే ఈ



సర్వేను సమర్థవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర మండలాల్లో కూడా సర్వే చేయాల్సి ఉన్నందున ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలోనే డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమ్మిళితం చేసి దుర్బలమైన పిల్లలకు, వారి కుటుంబాలకు సమర్థంగా అవి అందేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా ఆయా కుటుంబాలు పేదరికం నుంచి బయటపడేలా, దుర్బలమైన పిల్లలు కూడా ఎలాంటి వేధింపులు, దోపిడీకి గురికాకుండా సాధికారత దిశగా ఎదిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజాగా పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించదాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ' బంగారు కుటుంబా'లకు సహాయం చేసేలా 'మార్గదర్శ' కులను కూడా ఇదే సమయంలో గుర్తించాలన్నారు. బంగారు కుటుంబాల పై మండలాల ప్రత్యేక అధికారులు కూడా మరింత దృష్టి పెట్టి సమీక్షించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, సిడిపిఓలు పాల్గొన్నారు.




# మహిళ జీవనోపాధికి తోపుడు బండి అందజేత


ఒంగోలు, మేజర్‌న్యూస్ : సూర్య శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూలు రోడ్ కి చెందిన క్యాన్సర్ పేషెంట్ శెట్టి ప్రమీల జీవనోపాధి నిమిత్తం మండవ నటరాజ్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన పండ్ల తోపుడు బండిని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ అందించారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ వైద్య, వైద్యం, జీవనోపాధి నిమిత్తం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారుడు మండవ సుబ్బారావు, ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యంలో భాగంగా కిశోర వికాసం కార్యక్రమంలో శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో టకరిపాలెం అంగన్వాడీ కేంద్రం నందు కిశోర బాలికలకు పునరుత్పత్తి ఆరోగ్యం- బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కిశోర బాలికల కోసం పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన చాలా ముఖ్యం అని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ మల్లేశ్వరి అన్నారు.వారిలో శారీరక, మానసిక



ఎదుగుదలతో పాటు సురక్షిత భవిష్యత్తును అందిం చడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పునరుత్పత్తి ఆరోగ్యానికి సంబంధిం చిన శరీర అభివృద్ధి అవగాహన, లైంగిక విద్యా, వ్యక్తిగత పరిశుభ్రత, ఆత్మవిశ్వాసం, భావోద్వేగ నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై అవగాహన కలిగించారు. బాల్యవివాహం నేరం మాత్రమే కాదు అది ఒక జీవితాన్ని దెబ్బతీసే దారుణమని బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫెసిలెటర్ ఎఎన్ఎం లక్ష్మి, ఎన్ఐఆర్‌డి సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాతి ముఖ మండప నిర్మాణానికి దాతలు విరాళాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. పంగులూరు మండలం జాగర్లమూడి వారి పాలెం గ్రామానికి చెందిన జరుగుల ఆంజనేయులు 1,01,116 రూపాయల విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడుకు అందించారు. అదేవిధంగా బల్లికురవ మండలం వైదన గ్రామానికి చెందిన యక్కల సుబ్బారాయుడు ధర్మపత్ని ధనమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చలపతిరావు వెంకాయమ్మ దంపతులు రాతి ముఖమండపం నిర్మాణమునకు రూ 1,00,000/- విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు అందించి తగు రసీదు పొందారు.

## కలశాలతో మహిళల ఊరేగింపు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారిలో గల శ్రీ దొంతులమ్మ దేవస్థానంలోని పోలేరమ్మ తల్లి కలశ ఉత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని దొరువు వద్ద ఉన్న శ్రీ కనక దుర్గమ్మ కోవెల నుండి పవిత్ర గంగా జలాలను 108 కలశాలలో నింపుకున్న భక్తులు పట్టణంలో ఊరేగింపు చేపట్టారు. పోలేరమ్మ తల్లి ఆలయం వరకు వెళ్లి అమ్మ వారికి గంగాజలంతో అభిషేకం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేత



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేది శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలంలోని అన్ని గ్రామాలలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరోలు 33 కెవి ఫీడర్ లో మరమ్మత్తులు నిర్వహించాల్సి ఉండటంతో, ఉదయం నుండి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి సబ్ స్టేషన్‌లో పనులు చక్కబెట్టుకోవాలని, కాబట్టి మండల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా విద్యుత్ సంబంధిత పనులను చక్కబెట్టుకొని సిబ్బందికి సహకరించాలని ఆయన తెలియజేశారు.

## సిఎండిని కలసిన 1104 యూనియన్ నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: సీపిడిసిఎల్ డిస్కం సిఎండీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.పుల్లా రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు సిహెచ్ హరికృష్ణ, ప్రాంతీయ కార్యదర్శి సంజీవరావు, ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్ డిస్కం కార్యవర్గ సభ్యులు శుక్రవారం కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా సిఎండి మాట్లాడుతూ కార్మికులందరూ కష్టపడి పనిచేసే సంస్థని అభివృద్ధి బాటలో నడిపించాలని, గత సంవత్సరం కాలం నుండి ఉన్న కారుణ్య నియామకాలు వెంటనే నియామకాలు చేపడతామని తెలియజేశారు. డిప్లమో అర్హత కలిగి సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నటువంటి జెఈ కన్వర్షన్స్ పరిశీలిస్తానని అన్నారు. 2014 బ్యాచ్‌లో కొంతమందిని రెగ్యులర్ చేయలేదని వారిని రెగ్యులర్ చేయాలని సిఎండి దృష్టికి తీసుకెళ్లగా కార్మికులందరికీ న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు 1104 యూనియన్ నాయకులు తెలిపారు.

## బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ధర్నా



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: బర్లీ పొగాకును కొనుగోలు చేయాలని కోరుతూ రైతు కౌలు రైతు సంఘాల ఆద్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన నాగులుప్పల పాడు బస్టాండ్ సెంటరులో దర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అద్యక్ష కార్యదర్శుల జె జయంతిబాబు, పమిడి వెంకట్రావులు మాట్లాడుతూ అనేక ప్రయివేట్ కంపెనీలు రైతులను ప్రోత్సహించి బర్లీ పొగాకు సాగుచేయించారు ఎంతైన కొనుగోలు చేస్తామని నమ్మబలికారు తీరా పంట చేతికి వచ్చిన తరువాత కుంటి సాకులు చెబుతూ ఒక్కక్వింటా కూడ కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. దాంతో రైతాంగం పండించిన పంటను నిల్వచేసుకోవడానికి వసతులు లేక పలుఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభత్వం కూడ రైతులను ప్రోత్సహించి కంపెనీల చేత కొనుగోలు చేయించడంతో విఫలమైంద మన్నారు. ఒక ప్రక్క రైతులు అదైర్యపడవద్దు పండిన పంట అంతా కొనుగోలు చేయిస్తామని రైతుల కంటనీరు తుడిచే విదంగా మాట్లాడతున్నారే తప్పా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి బర్లీ పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించడంతో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం పునరాలోచించి 100 కోట్లు కేటాయించి రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకు మొత్తం కొనగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో బర్లీ పొగాకు రైతులందరిని ఐక్యం చేసి త్వరలో కలెక్టర కార్యాలయం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఆకార్యక్రమంలో బర్లీ పొగాకు రైతులందరు పాల్గొనాలని అప్పుడే సమస్య పరిష్కారమవు తుందని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలరైతు సంఘం జిల్లా సహయకార్యదర్శి టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, కాకాని సుబ్బారావు, పాలపర్తి యోనా, హజరత్తయ్య, మండవ ఆంజనేయులు, వివిధ గ్రామాల బర్లీపొగాకు రైతులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: భారత్ పాకిస్తాన్ ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, పై అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై జె.నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది సరిహద్దుల్లో తనిఖీలను మమనం చేశారు. సందర్భంగా ప్రకాశం జిల్లా సరిహద్దు ప్రాంతమైన అల్లినగరం పంచాయతీ తిమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలో కడప జిల్లా నుండి వచ్చే వాహనాలను అపరిచిత వ్యక్తులను తనిఖీ చేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇతర దేశాల నుండి ఇతర ప్రాంతాల నుండి అపరి చిత వ్యక్తులు ఎవరు వచ్చినా వారికి సంబం ధించిన సరైన ఆధారాలు లేనట్లయితే వారి పూర్తి వివరాలు తెలియచేసే వరకు పోలీసులకు సహకరించాల్సి ఉంటుందని తెలియజేశారు. అలాగే మండల ప్రజలు స్థానికంగా ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరిగిన ఇతర భాషలు మాట్లాడే వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కానీ, పోలీస్ సిబ్బందికి గాని సమాచారం అందించాలని తెలియజేశారు. దేశ భద్రతా దృష్ట్యా ప్రభుత్వ సిబ్బందికి సహకరిస్తూ, ఎప్పటికప్పుడు ఎటువంటి ఇబ్బందికర పరిస్థి తులు ఎదురైనా, వ్యక్తులు కనబడిన వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అమృతలూరు, వేమూరు మండల తెలుగుదేశం పార్టీ సమావేశం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్:వేమూరు నియోజకవర్గం లోని అమృతలూరు గ్రామములోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు శనివారం ఉదయం గం 10లకు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరుగనున్నదని, శనివారం మధ్యాహ్నం గం 3.00 లకు వేమూరు లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు వేమూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగనున్నదని పార్టీ కార్యాలయ సిబ్బంది శుక్రవారం తెలిపారు.ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యము గ్రామ కమిటీలు, బూత్,యూనిట్,క్లస్టర్ ఇన్ చార్జ్‌ల నియామకం గురించి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మన ప్రియతమ నేత యం యల్ ఏ నక్కా ఆనందబాబు పాల్గొం టారని తెలిపారు.కావున అమృతలూరు,వేమూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఉగ్రవాదులను తిప్పికొట్టిన భారత్ సైన్యానికి కృతజ్ఞతాభినందనలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఏప్రిల్ 22న ఉగ్రవాదుల దాడులకు అమాయకులైన 26 మందిని పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులను తరిమికొడుతున్న భారత సైన్యానికి కృతజ్ఞతాభివందనాలని రాష్ట్ర జనతాదల్ అధ్యక్షుడు తాతా సాయిబాబు అన్నారు. శుక్రవారం భట్టిప్రోలులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడులను తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదులను మట్టి పెట్టి ప్రపంచ దేశాలలో ఉన్న ఉగ్రవాదులందరికి సవాలుగా భారత్ నిలిచిందని కొనియాడారు.పాకిస్తాన్ కుటిల దాడులు చేయటం అమానుషమన్నారు. ప్రపంచంలో పోటీపడుతున్న అభివృద్ధి చెందుతున్న భారత్ ను చూసి పాకిస్తాన్ తట్టుకోలేక గిల్లికజ్జాలు పెట్టుకుని భారత్ అభివృద్ధిని దిగ జార్చే ఉద్దేశంతో ఉగ్రదాలను జరిపిస్తున్నదని సాయిబాబు అన్నారు. పాకిస్తాన్ ముష్కర మూకలను భారత సైన్యం గడ్డి పూస తో సమానంగా కాల్చిపారేస్తుందని సాయిబాబు అభిప్రాయపడ్డారు.ప్రతి ఒక్కరూ భారత సైన్యానికి,ప్రభుత్వానికి అండగా నిలవాలని సాయిబాబు కోరారు.

## విద్యార్థులకు బోధనా సామగ్రి అందజేత



అద్దంకి, మేజర్‌న్యూస్: స్థానిక భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ముగ్గురికి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లు (ప్రత్యేక బోదనోపాకరణాలు)ను స్థానిక మండల విద్యాశాఖాధికారి బూదాటి సుధాకరరావు చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. సమగ్ర శిక్ష ద్వారా మంజూరు అయినటువంటి ప్రత్యేక బోధనా సామాగ్రిని సుధాకరరావు అందజేశారు. బడి వరకు నడవలేక బుద్ధిమాంద్యత వలన ఇంటివద్దనే విద్య పొందుచున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠాశాల కట్టకిందపాలెంకు చెందిన విద్యార్థి జడా సందీప్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ధర్మవరం(హెచ్) విద్యార్థిని జంద్రాజు పల్లి మేరీ పుష్ప, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యన్.టి.ఆర్ నగర్ కు చెందిన కొండా వెంకట గోపీచంద్ లకు ప్రత్యేక బోదనోపాకరణముల కిట్ బ్యాగ్ లు అందజేయడం జరిగింది. సుధాకరరావు మాట్లాడుతూ ఒక్కొక్క కిట్ విలువ 15 వేలరూపాయలని, వీటిని సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందిస్తుందని, ఈ బోధనూపకరణాలతో వీరికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శిక్షణ అందించడం వలన వీరి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని విద్యాశాఖాదికారి సుధాకరరావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు జగన్నాధం బాబురావు, కందుల గంగాధర్, సి.ఆర్.పి.రామకృష్ణ, కొంగల శ్రీనివాసు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



దొనకొండ, మేజర్ న్యూస్: మండలంలోని ఇండ్ల చెరువు గ్రామ పంచాయతీ లోని రాగమ క్కపల్లి గ్రామంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత సాగర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను గ్రామ టిడిపి నాయకులు ప్రారంభించారు. మొత్తం 44టీమ్‌లు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## స్పోర్ట్స్ కిట్లు అందజేసిన కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లు వ్యాయామ ఉపాధ్యాయులకు అందజేశారు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె వెంకట మురళి. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె పాల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన కోలా సునీత



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బేతని కాలనీ కి చెందిన 1వ వార్డ్ సచివాలయంలో పర్యావరణ కార్యదర్శిగా పనిచేస్తున్న కోలా సునీత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జంతుశాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. పసిఫిక్ వైట్ ష్రింప్ (లీనస్ వెన్నమి) హేచరీస్ లో వాటి లార్వా ఫీడ్స్, బయోఫ్లాక్ టెక్నాలజీ యొక్క సమర్థత మీద దాదాపు పది సంవత్సరాలు ప్రొఫెసర్ పి పద్మావతి పర్యవేక్షణలో అధ్యయనం చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి సుధాకర్ కోలా సునీతకు పీ హెచ్ డి ప్రదానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, డీన్ ఆఫ్ నాచురల్ సైన్సెస్ ఆచార్య వి ఉమామహేశ్వరరావు, డిపార్ట్మెంట్ హెచ్ వి వెంకటరత్నమ్మ, జియాలజీ డిపార్ట్మెంట్ హెడ్ ఆచార్య రత్నాకర్, వివిధ విభాగాల ఆచార్యులు అభినందించారు.

## దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవు: సిఐ అస్సాన్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారత దేశానికి వ్యతిరేకంగా, దేశ సమగ్రతను దెబ్బ తీసే విధంగా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన, వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ తెలిపారు. ఇటీవల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాకిస్తాన్‌కు అనుకూలంగా, భారత దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. తొందరపాటు చర్యల వలన యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హెచ్చరించారు. దేశ రక్షణ భద్రతలో భాగంగా యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సర్కిల్ పరిధిలోని ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియజేయాలన్నారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు ఆహ్వానం

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలు కొత్త రేషన్ కార్డు కోసం, రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు, అడ్రస్ మార్పు కోసం మీ గ్రామాల్లోని గ్రామ సచివాలయాలు, మీ సేవ కార్యాలయాల్లో, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి క్యాంపు కార్యాలయంలో తెలిపారు.

# బాలల హక్కుల రక్షణ, పోక్సో చట్టంపై అవగాహన

చీమకుర్తి, మేజరన్యూస్:స్త్రీమరియు శిశు సంక్షేమ శాఖ, మద్దిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్,డిపీవో పి. ఆర్.ఇవాంజెలిన్ మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేయాలని పేర్కొన్నారు.చీమకుర్తి మండలం లో మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమా ల ప్రణాళికను అంగన్వాడి కార్యకర్తలు పక్కాగా అమలు చేయాలన్నారు ఈనెల 2 నుంచి జూన్ 10 వా తేదీ వరకు అన్ని కేంద్రాల్లో ప్రణాళికలో సూచించ నా కార్యక్రమాలను తప్పకుండా పాటించాలని సూచించారు బాలల హక్కులు రక్షణ ఫోక్స్ చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష అసమానతలు ఉన్నత విద్య నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శకత్వం సైబర్ నేరాలు



ఆర్థిక అంశాల నిర్వహణ పొదుపు సాధికారత శారీరక వ్యాయామం క్రీడలు ఆటలు ప్రాముఖ్యత బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ట భావాలు నివారణ పై మహిళా సంరక్షణ కార్యదర్శిలు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆశా వర్కర్లు , అంగన్వాడి కార్యకర్తలు సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు ప్రతి మంగళవారం శుక్రవారం జూన్10 వ తేదీ వరకు అన్ని సచివాలయాల్లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును అని తెలియజేశారు ఈరోజు అనగా 09/05/2025 చీమకుర్తి సెక్టార్ లోని కొత్త కుమ్మరిపాలెం, బంగారమ్మ తోపు, క్రిస్టియన్ పాలెం, రాంనగర్, గాంధీనగర్ ,గోనుగుంట కార్యక్రమంలో పాలెం . సచివాలయాల్లో కిషోరీ వికాసం ప్రోగ్రాం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గ్రేడ్ వన్ కుంచాల ప్రమీల గారు మరియు అంగనవాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు తల్లులు మహిళా సంరక్షణ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు, సవరణ, తొలగింపులపై పార్టీలతో సమావేశం

చీమకుర్తి, మేజరన్యూస్: జిల్లా ఎన్నికల అధికారి ఆదేశముల మేరకు శుక్రవారం చీమకుర్తి మండల తహశీల్దార్ కార్యాలయంలో సంతనూతల పాడు. అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యస్. వరకుమార్ సమావేశం నిర్వహించారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఆధార్ సీడింగ్ మరియు నూతన ఓటర్ల నమోదు , తొలగింపులు మరియు సవరణల గురించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు. అన్ని రాజకీయ పార్టీలలు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లకు సహకరించి ఓటర్ల జాబితా స్వచ్చీకరణకు సహకరించాలని మరియు సూచన లు



సలహాలు ఇవ్వాలని తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి, మద్దిపాడు తహశీల్దార్ యస్.ఎల్. నారాయణ రెడ్డి , నాగులుప్పలపాడు డిప్యూటీ తహసీల్దార్ వాసుదేవరావు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గొల్లపూడి సుబ్బారావు, పమిడి వెంకటేశ్వర్లు, వేమా శ్రీనివాసరావు, తాతినేని రాము, దరిమడుగు నాగరాజు, తుమ్మల సుబ్బారావు, పూసపాటి వెంకట్రావు నాలుగు మండలాల ఆపరేటర్లు పాల్గొన్నారు.



## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో వెంచేసి ఉన్న శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దివ్యరథోత్సవం మే 12వ తేదీ జరగనున్న కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ.

## బాలికా సదనంలో ప్రవేశాలకు దరఖాస్తులు



బాపట్ల మేజర్ న్యూస్: స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే బాపట్లలో నాడవ బడుచున్న బాలికా సదనంలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానించారు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి. శుక్రవారం పట్టణంలోని అక్బర్ పేటలో గల బాలసదనం లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అనాథ / పాక్షిక అనాథ (తలిదండ్రులలో ఒకరు మాత్రమే ఉన్నవారు) దారిద్ర్య రేఖకు దిగువ వున్న కుటుంబాల నుంచి వచ్చిన బాలికలకు 1 నుండి 5వ తరగతి వరకు ఈ వసతి గృహంలో వసతి, ఉచిత భోజనం, ఇతర సదుపాయాలు కల్పించబడుతాయి. సాధారణ వసతి గృహం మాదిరి కాకుండా ఇంటి లాంటి వాతావరణంలో విశాలమైన వసతి గదులు, ఆట స్థలం ఈ బాలిక సదనం ప్రత్యేకత. బాలికా సదనం నందలి 4వ తరగతి విద్యార్థినులకు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు 5వ తరగతి విద్యార్థినులకు ఆదర్శ పాఠశాలల / జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడునని తెలియజేశారు. ఆసక్తి గల బాలికలు/తల్లిదండ్రులు/సంరక్షకులు తదుపరి వివరాల కోసం క్రింది చిరునామాను సంప్రదించగలరు అని కోరారు.పర్యవేక్షకురాలు సుబ్బలక్ష్మి – బాలికా సదనం అక్బర్ పేట, ఫైర్ స్టేషన్ ప్రక్కన, ఉప్పరపాలెం రోడ్, బాపట్ల. ఫోన్ నెం. : 9908078086

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గత నెల 22వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలపై జరిగిన ఉగ్రదాడి ప్రతీకారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరియు మన దేశ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సారథ్యంలో పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై విరోచిత దాడులు చేసి వందమంది ఉగ్రవాదులు మట్టు పెట్టడం జరిగింది. ఇందుకుగాను మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ బలగాలకు, మన దేశ రక్షణ వ్యవస్థకు మద్దతుగా గిద్దలూరు పట్టణంలోని వీరన్న బావి దగ్గర అమ్మవారి ఆలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య ఆర్ఎస్ఎస్ ప్రచారక్ మరియు ప్రాంత గ్రామీణ వికాస్ సంయోజక్, పోల్ల నాగభూషణ్ రెడ్డి గిద్దలూరు ఎంఈఓ 2, పంట శివ మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రకాశం జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్ భూపాల్ రెడ్డి, ఎస్.సుబయ్య, ఖాదర్ వలీ, గిద్దలూరు బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దూదేకుల బాదుల్లా, గిద్దలూరు సుబ్బరాయుడు, పి.మల్లికార్జున, బడకురువ పాండు, ముప్పూరు శీను,బిజెపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో సేకరించిన భౌతిక ఆధారాలు క్రియాశీలకం: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల: శాస్త్రీయ పద్ధతులలో భౌతిక సాక్ష్యాధారాలు సేకరణలో నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై కేసు దర్యాప్తులో భౌతిక ఆధారాల ప్రాముఖ్యత గురించి వివరించారు. నేర స్థలం నుండి రక్త నమూనాలను, సెమన్, వెంట్రుకలు, ఉమ్ము, పాదముద్రలు, వేలిముద్రలు సేకరించడం, మత్తు పదార్థాలు, మానవ అవయవాలు, విష పదార్థాలు, సైబరు నేరాలకు సంబంధించిన కేసుల్లో ఆడియోలు, వీడియోలను, మెమరీ కార్డులు, హార్డ్ డిస్క్ లను ఏవిధంగా సేకరించి భద్రపరచాలి. ఫోరెన్సిక్ నిపుణుల పరిశీలనకు పంపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర



విషయాలను శిక్షణ కార్యక్రమంలో దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ నిపుణులు వివరించారు. అదే విధంగా ఫోరెన్సిక్ పరీక్షల్లో నేరం నిరూపించేందుకు అవసరమైన స్పష్టమైన ప్రశ్నలతో లెటర్ ఆఫ్ అడ్వయిజ్ ఏవిధంగా తయారు చేసి పంపాలో ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఫోరెన్సిక్ నిపుణులతో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ నందుగల అన్ని విభాగాలకు సంబంధించిన నిష్ణాతులైన వారితో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీ లు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ విజయసారధి, మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు, జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, సంబంధిత కోర్టు పిపి, ఎపిపి లు, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.